అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 03 నవంబర్ 2022 పేజీలు : 04

# విద్యుత్ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి






ప్రమాదానికి సంబంధించిన విద్యుత్ స్తంభం

- ముగ్గురి పరిస్థితి విషమం - బళ్లారి నిమ్స్‌కు తరలింపు



ప్రమాదంలో కాలిన ట్రాక్టర్





విలపిస్తున్న మృతుల బంధువులు, మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ



ఘటనా స్థలానికి వెళుతున్న పోలీసులు

**బొమ్మనహాళ్, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండలపరిధిలోని దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన 7 మంది కూలీలు బుధవారం వన్నల్లి గ్రామానికి చెందిన వంద్రప్ప పొలంలో కూలీ కోసం ఆముదాల పంట కోయడానికి వెళ్లి 12 కెవి లైన్ వైర్ తెగి ట్రాక్టర్‌పై పడింది. ట్రాక్టర్ మధ్య భాగంలో పాల్తూరు పార్వతి (38), శంకరమ్మ (40), వన్నమ్మ (50), రత్నమ్మ (35) వీరు విద్యుద్ ఘాతుకానికి బలయ్యారు. ట్రాక్టర్ ట్రాలీ టైర్లు పగిలిన శబ్దానికి స్థానికులు అక్కడికి చేరుకుని చూడగా ట్రాక్టర్ కింది భాగంలో ముగ్గురు కూలీలు పడిఉన్న దృశ్యాన్ని చూసి సుంకమ్మ (35), రాజేష్ (15), లక్ష్మి (45) వీరు ముగ్గురు కొన ఊపిరితో ఉన్నట్లు గుర్తించి స్థానికులు బళ్లారి నిమ్స్‌కు తరలించినట్లు వారు తెలిపారు. విద్యుత్ వైర్లు సుమారు 8 సంవత్సరాల క్రితం బిగించినవని, అవి తుప్పు పట్టి తెగిపోయాయా అని తెలియాల్సి ఉంది. చనిపోయిన వారందరూ మహిళలు నిరుపేద కూలీలు, కూలీ పనిచేస్తే కానీ పూట గడవదని, వీరందరికీ ఎలాంటి భూములు, ఆర్థిక వనరులు లేవని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, ఎస్ఐ శివ, హుటాహుటిన చేరుకుని పరిశీలించి మృతి చెందినకూలీలను పోస్టు మార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. విద్యుత్ వైర్లు ఎలా తెగాయని అన్న విషయమై విద్యుత్ ఏఈ లక్ష్మిరెడ్డిని వివరణ కోరగా పూర్తి సమాచారం అందజేస్తామని , వేదావతి నది తెగి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వారు అన్నారు. మృతి చెందిన కుటుంబానికి గ్రామ సర్పంచు శకుంతలమ్మ, ఎంపిపి యు.పద్మ, ఎంపిటిసి మెంబర్లు శ్రీదేవి, వైస్ ఎంపిపినాగరత్నమ్మ, కందేపల్లి రమేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా, వైకాపా నాయకులు చెన్నరాయుడు, యల్లప్ప, మనోహర్ శెట్టి, వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, వారు భగవంతున్ని కోరినట్లు తెలిపారు.

## పారిశ్రామిక వేత్తగా మారనున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

- కర్ణాటక ప్రభుత్వంతో కుదిరిన ఎంఓయు
- రూ.2450 కోట్లతో సోలార్ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ



వేదికపై ఎంఓయు అందుకున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా ప్రముఖ కాంట్రాక్టర్‌గా పేరు తెచ్చుకుని, ఉత్తమ రాజకీయ నాయకుడుగా గణతికెక్కిన ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఇప్పుడు పారిశ్రామిక వేత్తగా మారనున్నారు. రూ.2450 కోట్ల తో కర్నాటకలో సోలార్ సెల్స్ అండ్ మాడ్యూల్స్ తయారీ పరిశ్ర మ ఏర్పా టుకు ఆ ప్రభుత్వంతో ఎంఓయు కుదిరింది. బుధవారం బెంగళూరులో జరిగిన గ్లోబల్ ఇన్‌వెష్టర్స్ మీట్‌లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్, కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైల చేతులమీదుగా ఎంఓయు అంగీకా రపత్రాన్ని గోనుగుంట్ల సూర్యనారాయణ అందుకున్నారు. నితిన్‌సాయి రెనెవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ హోదాలో గోనుగుంట్ల ఎంఓయు కుదుర్చుకున్నారు. మేక్‌ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశంలో పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గోనుగుంట్ల కర్నాటకలో పలు పరిశ్రమల ఏర్పాటుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. త్వరలో మరో పరిశ్రమ ఫుడ్ పార్క్‌ను నిర్మించే ఆలోచనలో కూడా ఉన్నట్లు సమాచారం. ఈ పరిశ్రమ ద్వారా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించే రైతులను ఆదుకోవాలన్న ధ్యేయంతో ఆయన ఉన్నారు. తన పరిశ్రమల ద్వారా దాదాపు 5వేల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఉన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో కాంట్రాక్టు పనులు నిర్వహించి ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రుల చేతులమీదుగా సత్కారాలు పొందిన నితిన్ సాయి కంస్ట్రక్షన్ చైర్మన్ గోనుగుంట్ల సూర్యనారాయణ ఉత్తమ రాజకీయ నాయకునిగా కూడా పలువురి మన్ననలు పొందిన విషయం అందరికీ తెలిసిందే. ధర్మవరం ఎంఎల్ఎగా గుర్తుంచుకునే ఎన్నెన్నో అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గ ప్రజల మదిలో నిలిచిపోయారు. అన్నదానంతో ఆకలితీర్చడంతో పాటు జనం అడిగిన పనులు చేసిపెట్టిన ఘనత కూడా సాధించారు. అభాగ్యులకు ఆర్థికసాయం చేసి ఆదుకున్న గోనుగుంట్ల సూర్యనారాయణ ఆపద్బాంధవునిగా కీర్తిగడించారు. అనతి కాలంలోనే ఎన్నో విజయాలు సాధించిన గోనుగుంట్ల పారిశ్రామిక వేత్తగా ఆకాశమంత ఎత్తుకు ఎదగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఎంఓయు అంగీకారపత్రం అందుకున్న సందర్భంగా పెద్దసంఖ్యలో మెస్సేజ్‌లు, ఫోన్‌కాల్స్ ద్వారా గోనుగుంట్లకు శుభాకాంక్షలు అందాయి.

## స్కూల్ పిల్లలకు తప్పని తిప్పలు

**యల్లనూరు, నవంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని సింగవరం గ్రామం వద్ద ఇటీవల చిత్రావతి నది ఉదృతంగా ప్రవహించి రోడ్డు కోతకు గురైంది. దీంతో సింగవరం నుండి తిమ్మంపల్లి హైస్కూల్‌కు వెళ్లాలంటే పిల్లలకు తిప్పలు తప్పడంలేదు. ఉదయాన్నే 9 గంటలకు సింగవరం నుండి 30 మంది విద్యార్థులు తిమ్మంపల్లి హైస్కూల్‌కు వెళ్లాలంటే వారి తల్లిదండ్రులను పిలుచుకుని నది దాటించుకుని అవతలివైపు ఒడ్డుకు చేరుతున్నారు. మరలా సాయంత్రం ఇదే పరిస్థితి దీంతో పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా తిప్పలు తప్పడం లేదు. ఎక్కడకు పోలేని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నది దాటుతున్న విద్యారులు

## ఖాద్రీశుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



ఖాద్రీశుని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు జడ్జి

**కదిరి టౌన్, నవంబర్ 2, ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామిని బుధవారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్‌గౌడ్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి శ్రీవారి, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి ఆచార్యులు, అంజనాచార్యులు చేయించారు. అనంతరం ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఛైర్మెన్ గోపాలక్రిష్ణ పాలక మండలి సభ్యులు, స్వామి వారి చిత్ర పటం, శేషవస్త్రంతో పాటు తీర్థప్రసాదాలను అందచేశారు.

## అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్న జగన్

- కక్ష సాధింపు రాజకీయాలతో పాలన - వైకాపా పాలనలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం
- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి

**పెనుకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

అధిక ధరలతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల నడ్డి విరుస్తున్నాడని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి మండి పడ్డారు. బుధవారం పట్టణంలోని బిటిఆర్ కాలనీ మారుతి నగర్ దర్గాపేట లల్లో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసకర పాలన చేస్తున్నా డని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తేదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలు కట్టడాలను కూల్చడమే వైసీపీ ప్రభుత్వ పాలనని ఎద్దేవా చేశారు. నిత్యవసర వస్తువులను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపి వారి నడ్డి విరుస్తున్నానని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నాడని ప్రతిపక్ష పార్టీల నాయకులను వేధిం చడమే వారి లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన లో రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల నాయకులు దౌర్జన్యాలు వారి పాలనాన్ని ఎద్దేవా చేశారు. వైసిపి అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి కుటుప డిందని రోడ్లలో గుంతలు పూ డ్చలేని స్థితిలో ప్రభుత్వం ఉం దని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి అం టే తెలుగుదేశం పార్టీ అని రాష్ట్రం తెలుగు దేశ ంతోనే అభివృద్ధి చెందిం దని అని అన్నారు. రాష్ట్ర అభి వృ ద్ధి చెందాలనన్నా, ప్రజుల సుఖశాంతులతో జీవిచాలన్న, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్య మంత్రి కావాలని, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు తోడ్ప డాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ రవిశంకర్, అధికార ప్రతినఊది రఘువీరా చౌదరి, పట్టణ మహిళా అధ్య క్షురాలు వాల్మీకి గాయత్రి, కురువ కృష్ణమూర్తి, పాలడుగు చంద్ర హుజూరుల్లా ఖాన్, జావిద్ రమేష్ వెంకటగిరి పాలెం శ్రీనివాసులు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బికె.పార్థసారధి

## మడకశిరలో తేదేపాది మరో దారి..!

- వైసీపీ ఎమ్మెల్యేతో తేదేపా ఇన్‌చార్జ్ మిలాకత్..? - నైరాస్యంలో తేదేపా కార్యకర్తలు
- వైసీపీ ప్రభుత్వంపై పెదవి విప్పని ఇన్‌చార్జ్ ఈరన్న

**మడకశిర టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అవినీతి తీవ్రంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండగడుతున్న విషయం తెలిసిందే. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో తేదేపా ఇన్‌చార్జ్‌లు వైసీపీ పాలన విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఎండగడుతూ వస్తున్నారు. అయితే మడకశిరలో మాత్రం తద్విరుద్ధంగా ఉంది. ఓవైపు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అంగిట్లో అంగన్‌వాడీ సరుకులు అనే అంశంపై అంగన్‌వాడీ పోస్టుల్లో గోల్‌మాల్ జరిగిందని మాజీ ఎ మ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కార్యకర్తలతో కలిసి ఐసిడిఎస్ ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేసి సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసీపీ నాయకులకు తేదేపా నాయకులకు కార్యకర్తలకు ఢీ అంటే ఢీ అంటూ ప్రతిరోజు ప్రెస్ ఈమట్లు పెడుతూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. స్థానిక తేదేపా పార్టీ ఇన్‌చార్జ్ ఈరన్న మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఎమ్మెల్యేపై విరుచుకు పడుతుంటే అందుకు భిన్నంగా తేదేపా పార్టీ ఇన్‌చార్జ్ ఈరన్న స్థానిక ఎమ్మెల్యేపై కానీ వైసీపీ కార్యకర్తలపై కానీ పెదవి వప్పకపోవడం చాలా విడ్డూరంగా ఉందని తేదేపా కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాల పాలనలో మడకశిరలో ఎలాంటి అవినీతి మచ్చుకైనా లేదని అందుకు నిదర్శనమే తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఈరన్న ఎటువంటి ఆరోపణలు చేయలేదని వైసీపీ నాయకులు ప్రెస్ ఈమట్‌లో తెలపడం విశేషం. అయితే ఇది ఎంత వరకు వాస్తవము అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే వివరాల్లోకి వెళితే.. గతంలో నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రానైట్ క్వారీలు మూతపడిన విషయం విధితమే. కానీ కొన్ని గ్రానైట్ క్వారీలు ఇటీవల ఓ ప్రజా ప్రతినిధి కనుసన్నల్లో తెరుచుకున్నాయి. అందులో భాగంగానే తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఈరన్నకు చెందిన గ్రానైట్ క్వారీలు నిరాఘటంగా నడుస్తున్నాయి. స్థానిక ఓ ప్రజా ప్రతినిధి కనుసన్నల్లో నడిపిస్తున్నట్లు విశ్వసనీయం. ఈ క్వారీల నుంచి యదేచ్ఛగా గ్రానైట్ కర్ణాటకకు అక్రమ రవాణా జరుగుతుండడం సందేహం లేదని పలువురు భావిస్తున్నారు. దీనికి ఓ ప్రజా ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఈరన్న సయోధ్యతోనే జరుగుతుందిఅనడానికి మొన్నటి రోజు ఇచ్చిన వైసీపీ నాయకులు ఇచ్చిన ప్రెస్ మీట్‌తోనే ఉదాహరణ.. ఎన్నో కష్టనష్టాలనోర్చి తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న కార్యకర్తలు తీవ్ర నరసనకు లోనవుతున్నట్లు కష్టపడి కార్యకర్తలను ఏ మాత్రం పట్టించుకోలేదనిమాజీ ఎమ్మెల్యే ఈరన్నపై పోస్టింగులు సోషల్ మీడియాలో హల్‌ఛల్ అవుతోంది. తెలుగు దేశం పార్టీ అధినాయకులతో కూడా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను గాలికి వదిలేసి ఇన్‌చార్జ్ అంటూ ఇలాంటి ఇన్‌చార్జ్‌లను వెంటనే తొలగించాలని ఓ కార్యకర్త పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మడకశిర ఇన్‌చార్జ్ ఈరన్నపై విచారణ జరిపి అతనిపై సర్వే చేస్తూ ఇన్‌చార్జ్‌ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టడం జరిగింది.



## అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

- మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



ఏజెన్సీ వంట చేస్తున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

**పామిడి, నవంబర్ 02 ప్రభాతవార్త**

అధికారులందరూ అభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మ్ బుధవారం పామిడిలో పర్యటించారు. ముందుగా స్థానిక నాగిరెడ్డికాలనీ ఎంపిపి పాఠశాల, శివారు ప్రాంతంలోని ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం ద్వార అందిస్తున్న మద్యాహ్నా బోజన పథకం నాణ్యతపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఏజెన్సీ వంట చేస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన బోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనును పరిశీలిస్తూ డిసెంబర్‌లోగా పనును పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు తెలియజేశారు. గుంతకల్లు, అనంతపురం ఆర్డీఓలు రవీంద్ర, మధుసూదన్, డీఎల్డీఓ ఓబుళమ్మ, ఎంపిడిఓ ప్రభాకర్, ఎంఈఓ జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి కదిరప్ప స్వామిని దర్శించుకున్న పిజెఆర్

- ప్రజల శ్రేయస్సు కోసం ఉచిత మెగా వైద్యం.. - వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన పిజెఆర్



శ్రీలక్ష్మికదిరప్ప స్వామిని దర్శించుకుని వస్తున్న పిజెఆర్



ఉచిత వైద్యశిబిరంపై మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి



పిజెఆర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

గుంతకల్లు మండలం నాగసముద్రంగ్రామంలోఉన్నటువంటి శ్రీశ్రీ లక్ష్మి కదిరప్ప స్వామిని బుధవారం పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థపకులు పెరుమాళ్లజీవానందరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం జీవానందరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించారు. ప్రజల శ్రేయస్సు కోసం వారి ఆరోగ్యం కోసమే ఉచితంగా మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం గుంతకల్లు మండలంలోని నాగసముద్రం గ్రామంలో అమిలియో ఆసుపత్రి కర్నూలు వారిచే మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నారని గ్రామంలోని ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్న వారికి ఉచితంగా ఈ శిభిరంలో జనరల్ మెడికల్, గుండె జబ్బు, కంటి వైద్యం, గర్భిణీ, స్త్రీ సమస్యలు ఉంటే శిభిరానికి విచ్చేసి ఉచితంగా పరీక్షలు చేయించుకోగలరన్నారు. ఇతర వివరాలకై 9888539999కు సంప్రదించాలని సూచించారు.



అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, కవి శాంతినారాయణ మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారం వైఎస్ఆర్ జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు.

## టీడీపీకి ఎర్రంనాయుడి సేవలు చిరస్మరణీయం

### - ఉమా మహేశ్వరనాయుడు



ఎర్రంనాయుడుకి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** స్వర్గీయ కింజారాపు ఎర్రంనాయుడు వర్ధంతిని కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీ ఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆయన తెలుగు దేశం పార్టీకి ఎన్టీఆర్ ఆదర్శాలకు ఆకర్షితుడై బలమైన బిసి నేత చంద్రబాబు నాయుడు సారధ్యంలో చంద్రబాబు నాయుడుకి ముందు చూపుతో ఆయన ఆలోచనలు పునికి పుచ్చుకుని ఢిల్లీలో కేంద్ర మంత్రిగా పనిచేసేటప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబునాయుడు సూచనలతో ఏమి ఏమి కావాలో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంలో సాధించిన బలమైన బిసి నేతగా ఎదిగినటువంటి ఆయన లేని లోటు మనకు తీవ్రంగా బాధ కలిగించే విషయమని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఎర్రనాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆశయ సాధన కోసం ఒక బిసి నేతగా తెలుగు దేశం పార్టీ ఎటువంటి ప్రాధాన్యతయిస్తుందో ఎర్రంనాయుడుని చూస్తే అర్థం అవుతుంది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగా, మాత్రమే వాడుకుంటున్నాయి. కానీ తెలుగుదేశం పార్టీ ఎర్రంనాయుడుకి అనేకమైన పదవులు, కేంద్ర మంత్రి పదవులు ఇచ్చి గౌరవించింది. తెలుగుదేశం పార్టీ అంటేనే బిసిల పార్టీ అని ఎర్రంనాయుడుని చూస్తే తెలుసుకోవచ్చు. అందుకోసం ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కాలగర్భంలో కలిపి తెలుగు దేశం ఆపర్టీకి పూర్వ వైభవం తీసుకువస్తేనే బిసిలకు గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాని మనుగడ ఉంటుందని తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధిహామిలో అవకతవకలకు తావివ్వకండి స్పెషల్ ఆఫీసర్ రమేష్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్‌అఫీసర్

**బ్రహ్మాన ముద్రం నవంబర్ 02 ప్రభాతవార్త,:** ఉపాదిహామిలో అవకతవకలకు తావివ్వకుండా పనులు చేపట్టాలని మండల స్పెషల్ అఫీసర్ ఏపిడి రమేష్‌నాయక్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో భుధవారం ఉపాది సిబ్బందితో సమీక్షాసమావేశంలో ఏపిడి రమేష్‌నాయక్ మాట్లాడుతూ ఉపాదిహామి పనులను అడిగిన ప్రతి కూలీకి ఉపాది అందించాలని అన్నారు.ప్రతీరోజు కూలీల హాజరును తప్పని సరిగా ఈ మష్టర్‌లో నమోదు చేయాలని అన్నారు.ఉపాదిహామి కార్యక్రమంలో భాగంగా అర్టికల్చర్‌ద్వారా చెట్లను నాటించి రైతులకు అదాయం వచ్చేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ అప్పస్వామి,జేఈ జయప్రకాష్,టీఏలు.ఎఫ్ఏలు పాల్గొన్నారు

## ప్రతిరైతు ఈ క్రాప్‌బుకింగ్‌ను పరీక్షించిన అగ్రికల్చర్ అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**బ్రహ్మసముద్రం నవంబర్ 02 ప్రభాతవార్త, :** మండలవ్యాప్తంగా ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్‌ద్వారా పంటలను ఈ క్రాప్‌చేసిన అగ్రికల్చర్ అధికారుల జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు మండల వాప్తంగా రైతులతో సమావేశం నిర్వహించి రైతుల పంటల వివరాలను రైతులకు గ్రామసభలద్వారా తెలియజేయయాలన్న అదేశాలకు అనుగుణంగా బుధవారం బ్రహ్మసముద్రం అర్‌బీకేలో రైతులు వేసిన పంటలను ఈ క్రాప్‌బుకింగ్‌లో అవకతవకలను రైతుల సమక్షంలో వారికి వివరించి రైతులకు అవగాహన కల్పించారు.మండలవాప్తంగా అర్‌బీకేలలో రైతులతో సమావేశం నిర వ్హించి రైతులకు అవగాహన ఈ క్రాప్‌బుకింగ్‌పై సందేహాలను నివృత్తిచేశారు

## మాజీ మంత్రి యర్రంనాయుడుకి ఘన నివాళి



ఎర్రంనాయుడుకి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని ఉన్నం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, బిసి నేత యర్రం నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు చౌళం మల్లికార్జున, పాపంపల్లి రామాంజినేయులు, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మండల పార్టీ కన్వీనర్ డికె రామాంజినేయులు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ సర్పంచులు కొత్తపల్లి గోవిందరెడ్డి, వన్నూరప్ప, పట్టణ ఉపాధ్యక్షులు కునేసాయినాథ్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ హనుమంతరెడ్డి, మాజీ డీలర్ గడ్డం రామాంజినేయులు, జిడిపల్లి సర్పంచు వెంకటనాయుడు, ఉటంకి రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, రాళ్ల అనంతపురం నాగరాజు, యర్రంపల్లి సత్తి, భీమలింగ, దాసరి గోవి, కొండన్న, బొజ్జన్న, శ్రీధర్, దామోదర్, ఆకుల అనంత్, బొమ్మినేని రామాంజి, గోవిందు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడిన నాయకుడు యర్రం నాయుడు

### - మాజీ మంత్రి యర్రంనాయుడుకి ఘన నివాళులు

**కళ్యాణదుర్గం, నవంబర్ 2 ప్రభాతవార్త :** టీడీపీ మాజీ మంత్రి బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడే నాయకుడు మాజీ మంత్రి యర్రం నాయుడు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి కొనియాడారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు బాసటగా ఉన్న నేత యర్రంనాయుడు అని అన్నారు. మాజీ కేంద్ర మంత్రిగా, పార్టీ నాయకుడిగా ప్రజలకు, పార్టీకి ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లక్ష్మన్న, కొత్తూరు మారుతి, డిష్ రామకృష్ణ, హనుమంతరాయుడు, సతీష్, రామగిరి అక్కులప్ప, అయ్యంపల్లి చంద్రశేఖర్, అచ్చంపల్లి లక్ష్మన్న, కురలపల్లి తిప్పయ్య, శీన, జులశీన, బాగేపల్లి, రాజా, బన్ను అండేపల్లి ముత్యాలు, రజినీకాంత్, గంగిరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



యర్రనాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

## పట్టభద్రులారా ఓటు నమోదు చేసుకోండి

### - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయచౌదరి



ఓటరు నమోదు చేయిస్తున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో పట్టభద్రుల ఓటు నమోదు చేసుకుని తెలుగు దేశం పార్టీ తరుపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, స్థానిక టీడీపీ నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానంట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మండల పార్టీ కన్వీనర్ డికె.రామాంజినేయులు,పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందురాజులు, మాజీ సర్పంచులు కొత్తపల్లి గోవిందరెడ్డి, వన్నూరప్ప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, మాజీ డీలర్ గడ్డం రామాంజినేయులు, ఉటంకి రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, శ్రీధర్ పాఠశాల ప్రిన్సిపాల్ కొత్తపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలలో ఈ క్రాప్ రైతుల జాబితా



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

**కణేకల్లు, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో నమోదైన ఈ క్రాప్ రైతుల జాబితాను మండలంలోని 21 ఆర్‌బికెలలో గ్రామ సభలు చేపట్టి ప్రదర్శించారు. ఇందులో రైతుల పేర్లు, సర్వే నెంబర్లు, విస్తీర్ణం, పంటపేరు, పంటరకం, ఆధార్ నెంబర్, సాగు పద్దతి, పంట సరళి, జలాధార వివరాలు రైతు ఫోన్ నెంబర్, ఖాతా నెంబర్‌లను ప్రదర్శించారు. అలాగే సర్పంచు సలహా మండలి రైతులు, ఎంపిటిసిలు అధ్యక్షతన 21 ఆర్‌బికెలలో గ్రామ సభలలో చదివి వినిపించారు. 60 గ్రామ సభలు 4వ తేదివకు జరుగుతాయని, కాబట్టి రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలు సరిచూసుకుని ఏవైనా పొరపాట్లు ఉన్నట్లైతే సంబంధిత రైతు భరోసా సిబ్బంది వద్ద అప్లికేషన్ నమూనాను తీసుకుని అర్జీ ద్వారా తెలియజేసి తగు రషీదులను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆర్‌బికె సిబ్బంది సాయిరాంనాయక్, రవి వెంకటరాముడు, సర్పంచు బిఎస్ పద్మావతి, ఎంపిటిసి గంగమ్మ, వ్యవసాయ సలహా మండలి మెంబర్ రవిప్రకాష్‌రెడ్డి, పంచాయితీ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు వాలెంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఈ పంట తప్పుల సవరణ 3న ఆఖరి తేదీ

### - గ్రామ సభలు నిర్వహించిన వ్యవసాయశాఖ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి

**రాయదుర్గం , నవంబర్ 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ సర్పంచ్ గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతుల ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ పంట నమోదుకు సంబంధించి సామాజిక తనిఖీ అక్టోబర్ 8 నుంచి సామాజిక తనిఖీల కొరకు ఈ గ్రామ సభల్లో ఈ పంట నమోదు ప్రక్రియలో ఏవైనా తప్పులు దొర్లిన ఎడల ఈనెల 3న ఆఖరి తప్పిదాలకు సంబంధించి చేసిన రైతులు ఆర్‌బికెల వద్దకు వెళ్లి పంట నమోదు వివరాలు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏఈఓ లు గ్రామ రైతుల రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్‌లోనున్న బకాయిలను వెంటనే చెల్లించాలి-ఏఐఎస్ఎఫ్

**రాయదుర్గం, నవంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమ కోసం అందిస్తున్న జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ మారుతికు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్, గౌతం,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సీపీఐ ప్రగాఢ సంతాపం

**రాయదుర్గం, నవంబర్ 2 ప్రభాతవార్త :** నియోజకవర్గం బొమ్మనహాల్ మండల దర్గా వన్నూరు వనహళ్లి లో విద్యుత్ తీగలు పొలం పనులు చేసుకుని ఇంటికి వస్తున్న వారిపై విద్యుత్ తీగలు పడి అక్కడిక్కడే నలుగురు మృతి చెందడంతో వారి ఆత్మలకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సిపిఐ పార్టీ కార్యదర్శి ఎం. నాగార్జున ఎన్. నరసింహులు ఎం. తిప్పేస్వామి, వి. గురుస్వామి, అంజి కోట్రేష్ శ్రీనివాసులు తెలిపారు. గాయాలై ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు.

## ఆర్‌బికె కేంద్రాల్లో పంట నమోదును రైతులకు తెలియజేశారు



పంట నమోదును చదువుతున్న సచివాలయ ఉద్యోగి

**బెలుగుప్ప, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 14 ఆర్‌బికె కేంద్రాల్లో బుధవారం రోజు గ్రామ సచివాలయాల్లో గ్రామ సభలను నిర్వహించారు. రైతులు ఈ క్రాప్‌బుకింగ్ ద్వారా పంట వివరాలను ప్రజలకు వివరాలను చదివి వినిపించారు. ఎలాంటి అవకతవకలు లేకుండా ఈ క్రాప్ నమోదు చేశామని, మిగిలిన ఏవైనా సమస్యలను మరల అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ పృథ్వీసాగర్, మండలానికి చెందిన గ్రామ వ్యవసాయ అధికారులు, వాలెంటీర్లు, సర్పంచులు గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సచివాయం నిర్మిస్తాం

**డి.హిరేహాళ్ నవంబరు 2 ప్రభాతవార్త :** మండలం పులకుర్తి గ్రామంలో సర్పంచు దొనప్ప, వైకాపా నాయకులు అంజిరెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంకు శ్లాబ్ నిర్మాణం పనులను ఇంజనీరింగ్ అధికారులు పూర్తి చేశారు. బుధవారం సచివాలయంకు శ్లాబ్‌వేసిన అధికారులు సకాలంలో నిర్మాణం పనలు పూర్తిచేసి సచివాయం అధికారులకు అప్పగిస్తామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.





సచివాయం శ్లాబ్ వేయిస్తున్న అధికారులు

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ



మాట్లాడుతున్న వ్యవసాయ అసిస్టెంట్ మనోహర్ లాల్ స్వామి

**కణేకల్లు, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక పట్టణం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోగ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అసిస్టెంట్ మనోహర్‌లాల్ స్వామిమాట్లాడుతూ.. పంట నమోదుచేయాలని రైతులు రాబోయే రెండు రోజుల్లో నమోదు చేసుకోవచ్చని, ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే ఈ రెండు రోజుల్లో ఈ రెండు రోజులలో సరి చేసుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆర్‌బికె అసిస్టెంట్ పంచాయితీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## రైతు ఆర్థికంగా నష్టం పోకూడదు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు సుదర్శన్‌రెడ్డి

**డి.హిరేహాళ్ నవంబరు 2 ప్రభాతవార్త :** రైతులు పంటలు సాగుచేసి ప్రకృతి వైపరీత్యంతో పంట నష్ట పోతున్నారని వారికి ప్రభుత్వం వంజూరు చేసే పరిహారంతో ఆర్థికంగా నష్ట పోకూడదని సర్పంచు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం రైతు భరోసా కేంద్రంలో అగ్రి అడ్వైజరీ బోర్డు సభ్యులు ఎంపీఈఓ పద్మ, విఆర్ఓ రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈక్రాప్ నమోదు రైతుల గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఈక్రాప్ నమోదుకు మరోసారి అవకాశం ఇచ్చిందని రైతులు విధిగా పంట ఈక్రాప్ నమోదు చేయించుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన రైతులను కోరారు. సిబ్బంది ఈక్రాప్ నమోదు కాని రైతులకు సూచించి రైతులందరి ఈక్రాప్ నమోదు చేయాలని అన్నదాతలకు పంటల బీమా అందేలా చూడాలని సంబందిత సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## త్వరితగతిన భనాల నిర్మాణం పూర్తి చేయాలి



ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

**డి.హిరేహాళ్ నవంబరు 2 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయం, ఆర్బీకే, వేస్ట్ మేనేజ్‌మెంటు షెడ్లు నూతన భవనాల నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు సచివాలయం ఇంజనీర్‌ను ఆదేశించారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన భవనాలను ఆయన ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామితో కలసి పరిశీలించారు. సకాలంలో పూర్తిచేసి పాలన సాగించేలా చర్యలు చేపట్టాలని ఆయన సచివాలయ కార్యదర్శి ఇతర సిబ్బందికి సూచించారు. ఎంపీపీ సలహాదారులు తడిచెత్త, పొడిచెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ విధానం తదితర విషయాలపై సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ హరికృష్ణనాయక్, ఇంజనీర్ అసిస్టెంటు రవికాంత్, గ్రామస్థులు తిప్పేస్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఒ



ఎంపిడిఓ తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామ సచివాలయాలను బుధవారం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అమృతరాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఆయన సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని అటెండెన్స్ వేయాలని సూచించారు. అలాగే ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్యసేవలు అందించాలన్నారు. అనంతరం ఆర్‌బికె కేంద్రాన్ని పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బయన్నపల్లిలో ఎన్‌టిఆర్ ఆరోగ్య వైద్యశిబిరం



బయన్నపల్లిలో ఎన్‌టిఆర్ ఆరోగ్య శిబిరం

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని కంచిసముద్రం పంచాయతీలోని బయన్నపల్లి గ్రామంలో బుధవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదేశ్‌బాబు మహిళా ఆరోగ్య సిబ్బందిచే జ్వరాలు, తలనొప్పి, దగ్గు, జలుబు, తదితర జబ్బులకు గురైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవతో మారుమూల గ్రామమైన బయన్నపల్లిలో ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు అందించడం చాలా సంతోషమని గ్రామస్తులు తెలిపారు. మండల టిడిపి కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు రవి, నాగరాజు, జితేందర్‌రెడ్డి, ఐటిడిపి సోము, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంతవైద్యపరీక్షలు

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని నాయనపల్లి క్రాస్ సమీపంలో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా హిందూపురం ప్రభుత్వాసుపత్రికి చెందిన దంతవైద్యనిపుణుడు డాక్టర్ భూపాలం విజయ్‌బాబు దంతవైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దంతాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోజు ఉదయం, సాయంత్రం దంతాలు శుభ్రం చేసుకోవాలన్నారు. 600 మంది విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు దంత సమస్యతో బాధపడుతున్నారు. వారికి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో దంతవైద్య చికిత్స నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్లు లక్ష్మినారాయణ, లోకేష్, ప్రిన్సిపాల్ మైలారప్ప, ఎఎన్ఎం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి దంతపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఓటరు నమోదు పకడ్బంధీగా జరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**పరిగి, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూడాలని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల్లో ప్రతి గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియ చేయించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న కమీషనర్, మారుతిరెడ్డి

**హిందూపురం టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వవార్డు మోతుకపల్లిలోని ఎంపియుపి పాఠశాలలో నాడు - నేడు పనులకు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, వార్డు కౌన్సిలర్ మారుతిరెడ్డిలు భూమిపూజ నిర్వహించారు. 16 లక్షల రూపాయలతో పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహరీగోడ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు - నేడు పనులు నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో చేపట్టాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను సందర్శించిన ఆర్‌జెడి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలోని కెజిబివి పాఠశాలను బుధవారం ఆర్‌జెడి ఎం.వెంకటకృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను జగనన్న విద్యాకానుక, పుస్తకాలు పాఠశాలకు అందాయా లని మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్‌లోని వసతులు వినియోగించుకుని అత్యున్నతమైన చదువులు చదవాలని అందుకు పునాది హైస్కూల్‌లెవల్‌లో వుంటుంది కావునా ఈ విద్యాసంవత్సరంలో మీరు అన్ని సబ్జెక్టులను బాగా చదివి మంచి మార్కులు సాధించి 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని తెలియచేశారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థినిలు క్రమశిక్షణపై స్టాఫ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగరాజునాయక్, ఎస్ఓలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులకు రూ.30 వేల ఆర్థిక సాయం



మృతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న టిడిపి నాయకులు

**లేపాక్షి, నవంబర్ 2 ప్రభాతవార్త :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సూచన మేరకు ఇటీవల లేపాక్షి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గోపాల్ కుటుంబసభ్యులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నా మండల కన్వీనర్ జయప్ప, టిడిపి నాయకుడు సుబ్రమణ్యం. ఇటీవల మృతి చెందిన గోపాల్ అంత్యక్రియలకు జయప్ప, సుబ్రమణ్యం, ఇతర టిడిపి నాయకులు కలిసి 13 వేల రూపాయలను అప్పటికప్పుడు అందించి ఆదుకున్నారు. తిరిగి ఆయన కుటుంబానికి మరింత సహాయం చేయాలన్న ఉద్దేశ్యంతో బుధవారం 17 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో వున్న వారితో పాటు పార్టీ కోసం ఎనిలేని కృషి చేసిన నాయకులు మృతి చెందితే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి టిడిపి ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, డిష్ మంజు, సిటీ ఆంజనేయులు, శ్రీరాములు, అంగటి అంజి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద మృతులకు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం

### - పోస్టుమార్టంపై వైద్యులతో చర్చించి జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి



పోస్టుమార్టం గూర్చి వైద్యుడితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త :** బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పాల్తూరు పార్వతి, శంకరమ్మ, రత్నమ్మ, వన్నమ్మ మృతదేహాలకు బుధవారం రాత్రి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. రాత్రి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి పోస్టుమార్టం గూర్చి వైద్యులతో చర్చించి మృతదేహాలను స్వగ్రామానికి తరలించడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి మీడియాతో మాట్లాడుతూ మధ్యాన్నం 2.30 గంటల సమయంలో హైటెక్షన్ విద్యుత్ తీగలు కూలీలను తరలించడానికి ఆపి ఉంచిన ట్రాక్టర్‌పై పడటంతో వెనుక వైపున ట్రాలీలో కూర్చొన్న వారిలో దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు మరణించడం దురదృష్టకమన్నారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతున్నారని, మిగిలిన వారికి స్వల్పగాయాలు కాగా స్థానికంగానే ఉన్నారని తెలిపారు. ఘటనకు గల కారణాలపై విద్యుత్, పోలీస్ శాఖలు సంయుక్త విచారణ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయల వంతున పరిహారం ప్రకటించిందని ఆయన వెల్లడించారు. ఆయన వెంట ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, బొమ్మనహాల్ పోలీసులు ఉన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. దర్గాహొన్నూరు గ్రామం నుండి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆసుపత్రి కిటకిటలాడింది.

